
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5 జనగామ

శుక్రవారం 8 మార్చి 2024



మోసాలకు కేరాఫ్ కాంగ్రెస్

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం

వివరాలు 7వ పేజీలో

శివ పూజకు వేళాయె

వివరాలు 8లో



మున్సాలైన కొడవటూరు సిద్దేశ్వరాలయం



చీటకోడూరు లోని రామలింగేశ్వర స్వామి


- శివనామస్మరణతో మార్మోగనున్న ఆలయాలు
- శైవక్షేత్రాలకు ఆధ్యాత్మిక శోభ
- నేడు మహాశివరాత్రి పర్వదినం
- ఉపవాసాలు, జాగరణలకు సిద్ధమైన భక్తజనం

జనగామ కల్చరల్, మార్చి 7: ఆ మహాదేవుడికి ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. బచ్చన్నపేట మండలం కొడ్వటూరు శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం, చీటకోడూరు శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి దేవాలయం తో పాటు జిల్లా కేంద్రం లోని బాణాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, సంతోషిమాత దేవాలయం, ఓంకారేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, శ్రీ రామనాథ స్వామి దేవాలయం, మచ్చుపహాడ్ నాయిని వేంకటేశ్వర స్వామి ఆలయం, బండగట్టు శివగంగేశ్వరి దేవాలయాలు ఈ నెల 8న శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు.

ఓరుగల్లు రాణీరుద్రమలు..

- సమ్మక్క, సారలమ్మలిచ్చిన స్థైర్యంతో ముందడుగు
- ప్రజాప్రతినిధులు, అధికారులుగా పాలనలో అతివల మార్కు
- పొదుపు సంఘాల్లోనూ, పరిశుభ్రతలోనూ మేటిగా గుర్తింపు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

7లో



పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లు గడ్డ.. రాణీరుద్రమ పోరాట పటిమ.. వనదేవతలు సమ్మక్కసారలమ్మ ఇచ్చిన స్థైర్యంతో.. చాకలి ఐలమ్మ చూపిన బాటలో ముందడుగు వేస్తున్నారు ఉమ్మడిజిల్లా అతివలు. ప్రజాగళమై.. ప్రజలకు బలమై.. రాజకీయాలు, ప్రభుత్వ పాలనతో పాటు పలు రంగాల్లోనూ తమకు తామే సాటిగా నిరూపించుకుంటూ ఓరుగల్లు 'రాణీ రుద్రమ'లుగా గుర్తింపు పొందుతున్నారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తున్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పలు రంగాల్లో సత్తా చాటుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళల గురించి ప్రత్యేక కథనం.

- హనుమకొండ సిటీ

అణువణువూ పరిశీలన

- మేడిగడ్డను సందర్శించిన ఎన్‌డీఎస్‌ఏ బృందం
- బ్యారేజీపై ఏడు గంటలపాటు అధ్యయనం
- ఏడోబ్లాక్‌లో కుంగిన పియర్స్, పిల్లర్లు పరిశీలన



దెబ్బతిన్న మేడిగడ్డ ఏడో బ్లాక్‌ను పరిశీలిస్తున్న ఎన్‌డీఎస్‌ఏ బృందం

భూపాలపల్లి/కాటారం/మహదేపూర్, మార్చి 7: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) గురువారం సందర్శించింది. నీటిపారుదలశాఖ అధికారులు, బ్యారేజీ నిర్మాణ సంస్థ ఎల్‌ఎన్‌టీ సిబ్బంది మినహా ఎవరినీ అనుమతించలేదు. సుమారు ఏడుగంటలపాటు బ్యారేజీని అణువణువూ పరిశీలించిన బృందం అనేక కోణాల్లో వివరాలు సేకరించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో గుండెలాంటి మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏకు లేఖరాసింది. దీంతో నిపుణుల బృందం గురువారం మేడిగడ్డలో పర్యటించి.. పియర్స్ కుంగిపోవడం, బీటలువారడం తదితర అంశాలను నిశితంగా పరిశీలించింది. ఏడో బ్లాక్ లోని ప్రతీ పియర్ వద్ద క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. ఈ క్రమంలో ఆ బృందం మొత్తం 19అంశాలను పరిశీలించి కీలక సమాచారాన్ని సేకరించిందని తెలుస్తోంది. సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్, ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కమిటీలో న్యూఢిల్లీకి చెందిన సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ సైంటిస్ట్ యు.సి.విద్యార్థి, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) డైరెక్టర్ శివకుమార్ శర్మ, డ్యాం గేట్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ రెజిలియన్స్ డైరెక్టర్ రాహుల్ కుమార్ సింగ్, టెక్నికల్ టీం డైరెక్టర్ అమితాబ్ మీనా, ఎన్‌డీఎస్‌ఏ డిప్యూటీ డైరెక్టర్ సన్నీ యాదవ్, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ పూణేకు చెందిన శాస్త్రవేత్త ఆర్.పాటిల్ తదితరులున్నారు. ఉదయం 9గంటలకు ఎల్‌అండ్‌టీ క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న కమిటీ అల్పాహారం అనంతరం 9.34గంటలకు మేడిగడ్డ బ్యారేజీ పైకి చేరుకుంది. బ్రిడ్జిపై నుంచి కుంగిన పియర్స్‌ను పరిశీలించిన తర్వాత అప్‌స్ట్రీమ్ వైపు బ్యారేజీ కిందికి వెళ్లారు. బ్యారేజీ ఏడో బ్లాక్‌లో కుంగిపోయిన 19, 20, 21, 22 పియర్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పియర్స్‌లో కింది నుంచి పైవరకు భారీగా చోటుచేసుకున్న పగుళ్లను పరిశీలించారు. పియర్స్ నిర్మాణం చేసిన ఉపరితలం, లోపలివైపు పొరల గురించి తెలుసుకున్నారు. నిర్మాణ సమయంలోని బ్యారేజీ లే అవుట్, డిజైన్స్, ఫౌండేషన్, క్వాలిటీ కంట్రోల్ నివేదికలు, థర్డ్ పార్టీ మానిటరింగ్ నివేదికలు, బ్యారేజీ అప్ అండ్ డౌన్ స్ట్రీమ్స్‌లో ప్రీ అండ్ పోస్ట్ మాన్‌సూన్ తనిఖీల

మిగతా 8వ పేజీలో...

బీఆర్‌ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం

నీళ్లు వదలకనే పంటలు ఎండుతున్నాయి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దేవరుప్పులలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, మార్చి 7: రాష్ట్రాభివృద్ధికోసం చిత్తశుద్ధితో పనిచేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. గురువారం దేవరుప్పులలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేసిందని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ కుంగిందని ఆరోపిస్తూ రైతులకు నీళ్లు వదలకుండా పంటలు ఎండిపోయే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఎండిపోయిన పంట లకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సత్తాచాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామ్‌రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, దేవరుప్పుల ఎంపీపీ బస్వ సావిత్రి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శు లు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ఎన్నికల వేళ సమన్వయంతో పనిచేయాలి

కేంద్ర బలగాలకు వరంగల్ సీపీ సూచన



రఘునాథపల్లిలో కేంద్ర సాయుధ బలగాలతో మాట్లాడుతున్న వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

రఘునాథపల్లి, మార్చి 7: పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగడానికి అందరూ అంకిత భావంతో కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన కేంద్ర సాయుధ బలగాలను ఆయన కలుసుకొని పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరి రక్షణ కోసం ఇతర విభాగాలకు చెందిన అధికారులతో సమన్వయంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్‌ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రథ వాహన ప్రతిష్ఠ

- హాజరైన చిన్న జీయర్ స్వామి



రథ వాహన ప్రతిష్ఠలో పాల్గొన్న చిన్న జీయర్ స్వామి

జనగామ కల్చరల్, మార్చి 7: జిల్లా కేంద్రం లోని బాణాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో రథ వాహన ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. శ్రీ మదుభయ వేదాంతాచార్య పీఠం, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవారి సన్నిధిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన రథ వాహన ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు కృష్ణమాచార్య సిద్ధాంతి నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ భక్త బృందం, వికాస తరంగిణి సభ్యులు ఘన స్వాగతం పలికారు.

స్టేషన్‌ఘన్‌పూర్

ఏసీపీగా భీమ్‌శర్మ



ఏసీపీ భీమ్‌శర్మ

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 7: స్టేషన్‌ఘన్‌పూర్ నూతన ఏసీపీగా భీమ్‌శర్మ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఏసీపీ శ్రీనివాసరావు నిజామాబాద్‌కు బదిలీ కాగా సిరిసిల్లలో ఎస్‌డీపీవోగా విధులు నిర్వహించిన భీమ్‌శర్మను ఘన్‌పూర్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఏసీపీని సీఐ ముస్కు రాజు, ఎస్సైలు నాగరాజు, వినయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఏసీపీ తెలిపారు.

నియోజకవర్గానికో వృద్ధాశ్రమం ఏర్పాటుకు కృషి

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి సీతక్క

జనగామ టౌన్, మార్చి 7: వృద్ధుల ఆలనాపాలనా చూసేందుకు ప్రతీ నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేసేలా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క హామీ ఇచ్చారు. జనగామ మండలం శామీర్‌పేట శివారులో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో నిర్మించిన మహిళా వృద్ధాశ్రమం(రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోం సొసైటీ)ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో కోమటిరెడ్డి సుశీలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. సుశీలమ్మ ఆశయ సాధనకోసం కోమటిరెడ్డి కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. పదవుల్లో ఉన్నా లేకున్నా కోమటిరెడ్డి బ్రదర్స్ నిత్యం ప్రజల్లోనే ఉంటూ సేవలు చేస్తుండడం స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లలెవరూ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వదిలిపెట్టవద్దని, వారికి సేవ చేయడం అదృష్టంగా భావించాలని కోరారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఎంతోమంది తమ తల్లిదండ్రులను రోడ్లపై వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి నీడనిచ్చేందుకు కార్పొరేట్ స్థాయిలో, సకల సౌకర్యా లతో రుద్రమదేవి వృద్ధాశ్రమాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ ఆశ్రమానికి మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనాథ వృద్ధులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. రుద్రమ దేవి మహిళా సొసైటీ అన్ని సంఘాలకు ఆదర్శమన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

డబ్బున్నా కొన్ని చేయలేం..

ఎన్ని డబ్బులున్నా కొన్ని సేవలు చేయలేమని మునుగోడు ఎమ్మెల్యే కోమ టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తన తల్లి వృద్ధాప్యంలో పక్షవాతంతో బాధప డుతుంటే చూస్తూ ఏమీ చేయలేకపోయామని కన్నీటిపర్యంతమయ్యారు.ఆమె జ్ఞాపకార్థం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో రూ.15 కోట్లతో ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పేదరికంలో ఉన్న వృద్ధ మహిళలకు కష్టం రావొద్దని ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని నిర్వహణ కోసం మంత్రి సీతక్కను సంప్రదించగా రుద్రమదేవి మహిళా సొసైటీ సమన్వయంతో ప్రభు త్వం నడిపించేలా చొరవ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, ఆలేరు, డోర్నకల్ ఎమ్మెల్యేలు యశస్వినిరెడ్డి, బీర్ల అయిలయ్య, రామ చంద్రు నాయక్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాణి రుద్రమ మహిళా సొసైటీ సీఈవో కవితారెడ్డి, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ లక్ష్మి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణరెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, కంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లలో విఫలం..

వృద్ధాశ్రమ ప్రారంభోత్సవానికి సరైన ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు విఫలమయ్యారు. ముఖ్యంగా పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయకపోవడంతో అక్కడికి వచ్చిన వేలాదిమంది ఇబ్బంది పడ్డారు. వృద్ధాశ్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించి లోపలికి వెళ్లి ఆశ్రమాన్ని పరిశీలిస్తుండగా విలేకరులను అనుమతించలేదు. ఫొటోలు తామే పంపి స్తామని బయటికి పంపించడంతో కాసేపు విలేకరులు గొడవకు దిగారు. అక్కడే ఉన్న లింగాలఘణపురం పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ భాస్కర్ అత్యుత్సాహం ప్రదర్శించి పలు వాహనాల్లో గాలి తీయడం గొడవకు దారితీసింది.













మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
పి.వి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
అర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20
ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
బికాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఎస్2 నోము - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
ఎస్‌వీసీ లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
బికాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోము - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
పి.వి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట్
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
మరియు
మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40am
సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.55am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.25am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

అరండాల్ 70 - కరీంనగర్
శ్రీనివాస 70 - నర్సాపూర్
భవాని 70 - కొత్తకోట
రంగ 70 - వనపర్తి
భువనేశ్వరి 70 - ఐజా
విశ్వరూప 70 - కొత్తగూడెం
హరిహర 70 - జమ్మికుంట
సీతారామ 70 - ఇల్లందు
మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస 70 - ఆమనగల్

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.30am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm
పి.వి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.45pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.45pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.50pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.50pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15pm
ఎస్2 నోము - మల్లాపూర్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.20pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.00pm
సినిమాస్ - బాలానగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm
సినిమాస్ - చందానగర్ 1.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.45pm

ఎస్2 - వరంగల్
శ్రీనివాస - కరీంనగర్
వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ
గీతా - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల 70 - సూర్యాపేట

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
తార్నాకల 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 5.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

ఎస్2 70 - వరంగల్
గీతా - నిజామాబాద్
భువనేశ్వరి 70 - ఐజా
శ్రీదేవి - హన్మకొండ
వేణుమాల్ - నిజామాబాద్
శ్రీనివాస 70 - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్
సినిమాస్ - ఆర్మూర్
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
తిరుమల - మహబూబ్‌నగర్
అరండాల్ 70 - కరీంనగర్
శ్రీనివాస 70 - జగిత్యాల
అలంకార్ 70 - సూర్యాపేట్

SUCHIN CINEMAS 9030161717

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.55am
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35am
సినిమాస్ - మూసారాంబాగ్ 10.35am
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.30am
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.00pm

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

ఎస్2 - వరంగల్
శ్రీనివాస - కరీంనగర్
వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల 70ఎంఎం - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ
గీతా - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్

B M CREATIONS RELEASE

రుద్రేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం


బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ బండా ప్రకాశ్

హనుమకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వరస్వామి వారి వేయిస్తంభాలగుడిలో గురువారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వైస్‌చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా జ్యోతి ప్రజ్వలన చేసి బ్రహ్మోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ.. 19 సంవత్సరాల తర్వాత కల్యాణ మండపం పనులు పూర్తయి ఒక అపూర్వఘట్టం ప్రారంభమవుతోందన్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చే సందర్శకులకు ఇది ఒక అపూర్వ కానుక అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 8600 శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ.. శివరాత్రిని పురస్కరించుకుని లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా భద్రతా పరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ, వేదపండితులు ఫణిభూషణ శర్మ, గంగు మణికంఠ వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్పొరేటర్ శ్రీమాన్, రుద్రేశ్వర సేవా సమితి సభ్యుడు పులిరజనీకాంత్, తోట పవన్, గండ్రాతి రాజు, కోన శ్రీకర్ పాల్గొన్నారు.

అంతకు ముందు ఉదయం ఉత్తిష్ఠ గణపతి ఆరాధన, రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. యాగమండపంలో ఉత్సవ రుద్రేశ్వర స్వామివారిని ప్రత్యేక వేదికపై అలంకరించి, అంకురారోహణ, నవగ్రహ ఆరాధన, కలశస్థాపన, రుత్వికరణ, యాగశాల ప్రవేశం, గణపతి నవగ్రహ రుద్రహోమ సహిత 18 సప్తశతి అధ్యాయాలతో లోకకళ్యాణార్థం మహాచండీయాగం నిర్వహించారు.

కల్యాణ మండపంలో పునఃశ్చరణ పూజలు:

పునరుద్ధరించిన కల్యాణ మండపంలో సప్త పుణ్యాహవాచనం, వాస్తు పూజ, యంత్ర, తంత్ర పూజ, అష్టదిక్పాలక పూజ, వేదోక్తంగా 21 మంది వేద పండితుల ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారంగా కల్యాణ మండప పునఃశ్చరణ పూజలు నిర్వహించారు. మహాహారతి అనంతరం భక్తులకు నందీశ్వరుని దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, మండపం పునర్నిర్మాణంలో పాలుపంచుకున్న స్థపతి శివకుమార్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, కేంద్ర పురావస్తు శాఖ అధికారి మల్లేశం పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణ ఉచితంగా చేయాలి

మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

హనుమకొండ కలెక్టరేట్, మార్చి 7 : భూముల క్రమబద్ధీకరణ ఉచితంగా చేయాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. వీరందరికీ న్యాయం జరగాలంటే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ క్రమబద్ధీకరణ ఉచితంగా చేయాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, 'కుడా' మాజీ చైర్మన్‌లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డితో పాటు పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.





హరహర మహాదేవ

ఆలయాలకు శివరాత్రి శోభ
ప్రత్యేక పూజలు, జాగరణకు సర్వంసిద్ధం

హనుమకొండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ప్రత్యేకపూజలు, అభిషేకాలు, జాగరణకోసం ఆలయాలు, శైవక్షేత్రాలు ముస్తాబవగా భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. వరంగల్ లో పంచభూత లింగాలు ప్రతిష్ఠితమై ఉండడం విశేషం కాగా వరంగల్ కోటలో స్వయంభూ శంభులింగేశ్వరాలయంలో పృధ్వీలింగంగా, వరంగల్ మట్టెవాడలోని భోగేశ్వరాలయంలో జలలింగంగా, భద్రకాళి దేవాలయంలోని భద్రేశ్వర స్వామి ఆలయంలో తేజోలింగంగా, హనుమకొండలోని సిద్ధేశ్వరాలయంలో వాయులింగంగా, మడికొండలోని మెట్టుగుట్టపైగల శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆకాశలింగంగా శంకరుడి పంచభూతాత్మక పంచముఖలింగ క్షేత్రాలు ప్రసిద్ధిగాంచాయి. శివాలయాలకు వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికపై అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ని సుప్రసిద్ధ శైవక్షేత్రాలో కూడా శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా రు. శివకల్యాణంతో పాటు లింగోద్భవ కాలంలో విశేషమైన పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ ని నియంత్రించడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణాల్లో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు.


భక్తుల కోసం వేయిస్తంభాల ఆలయంలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు

వేయిస్తంభాలగుడిలో..

హనుమకొండలోని రుద్రేశ్వరస్వామివారి వేయిస్తంభాల గుడిలో ఉదయం 3.30 గంటలకు సుప్రభాతం, 4 గంటల నుంచి స్వామివారికి సామూహిక రుద్రాభిషేకాలు, నిత్యవిధి హవనం, సాయంత్రం 6.59 గంటలకు ధనిష్ట నక్షత్రయుక్త సింహలగ్న సుముహూర్తాన శ్రీ రుద్రేశ్వర స్వామి, రుద్రేశ్వరీ దేవి కల్యాణోత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో స్వామివారికి మహాన్యాసపూర్వక మహారుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. జాగరణ చేసే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు, వరంగల్ మహానగర పాలక సంస్థల సంయుక్తాధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రాంగణం అంతా షామియానాలు, మూడు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వరంగల్ భద్రకాళీగుడిలోని భద్రేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 5వ తేదీ నుంచే మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మహాశివరాత్రి రోజున తేజోగింగం (అగ్నిముఖలింగం) దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

మహాశివరాత్రి సందర్భంగా నగరంలో పలు చోట్ల పండ్లు, పూల అమ్మకాలు జోరుగా సాగాయి. కిలో పూలు రూ. 500 నుంచి రూ. 800 వరకు పలకగా.. పండ్లు కూడా కిలో చొప్పున ప్రత్యేక అమ్మకాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి స్పెషల్ కందగడ్డ కూడా రూ. 20 నుంచి రూ.50వరకు అమ్మకాలు జరిగాయి.

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

వరంగల్ క్రైం, మార్చి 7: శివరాత్రి సందర్భంగా శుక్రవారం ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం 10గంటలకు వరకు నగరప్రజలు నిబంధనలు పాటించాలని సూచించారు.

● ములుగు, పరకాల వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్దమ్మగడ్డ, కేయూసీ క్రాస్, అంబేద్కర్ జంక్షన్ మీదుగా హనుమకొండ బస్టాండ్‌కు చేరుకోవాలి. హనుమకొండ బస్టాండ్ నుంచి ములుగు, కరీంనగర్ వైపు వెళ్లే బస్సులు ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ జంక్షన్, కేయూసీ క్రాస్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. హనుమకొండ బస్టాండ్ నుంచి నర్సంపేట్, తొర్రూరు, భద్రాచలం వైపు వెళ్లే బస్సులు బాలసముద్రం, అదాలత్, హంటర్‌రోడ్డు మీదుగా వెళ్లాలి. వరంగల్ బస్టాండ్ నుంచి హనుమకొండకు వచ్చే బస్సులు చింతల్ బ్రిడ్జి, రంగసాయిపేట్, నాయుడు పెట్రోల్‌పంప్, ఉర్సుగుట్ట, అదాలత్ మీదుగా బస్టాండ్‌కు చేరుకోవాలి. ములుగు క్రాస్ నుంచి హనుమకొండ వెళ్లే మోటార్ సైకిళ్లు, కార్లు, ఆటోలు కాపువాడ మీదుగా హనుమకొండ బస్టాండ్ వైపు వెళ్లాలి. హనుమకొండ నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు మర్కజీ రోడ్డు, కొత్తూర్ జెండా మీదుగా పెద్దమ్మగడ్డ రోడ్డు నుంచి వెళ్లాలి. వెయ్యి స్తంబాల గుడి వద్ద పార్కింగ్ సదుపాయం లేనందున వాహనాలు అమృత జంక్షన్ నుంచి వెయ్యి స్థంబాల గుడి వరకు, ఇక్కడి నుంచి అలంకార్ జంక్షన్ వరకు వాహనాలు అనుమతించరు.

ఉమ్మడిజిల్లాలో పలు చోట్ల..

హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరేళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో ఉజ్జయిని మహాకాళేశ్వర శివలింగ దర్శనం, 12 అడుగుల మహాశివలింగ దివ్యదర్శనానికి ఏర్పాట్లు చేశారు. శనివారం తెల్లవారు ఝాము వరకు కార్యక్రమాలను నిర్వహిస్తారు. వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీగట్టుమల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేశారు. ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప దేవాలయం, ఆత్మకూరులోని పంచకూట ఆలయం, వరంగల్ ఉర్సు జాగీరులోని ఫణిగల రామప్ప గుడి, ఐనవోలులోని ప్రాచీన మల్లికార్జునస్వామి ఆలయం, వరంగల్ స్టేషన్ రోడ్డులోని కాశీవిశ్వేశ్వరాలయం, కరీమాబాద్‌లోని విశ్వేశ్వరాలయం, కాశిబుగ్గలోని విశ్వేశ్వరాలయం, జనగామ జిల్లా కుందారం గ్రామంలోని కుందేశ్వరాలయం, మహబూబాబాద్ జిల్లా కురవిలోని వీరభద్రస్వా మి ఆలయం, నీరుకుళ్లలోని చెన్నకేశవ ఆలయం, వరంగల్ మట్టెవాడలోని సుప్రసిద్ధ భోగేశ్వరాలయంతో సహా పలు శివాలయాల్లో వేడుకలు జరుగనున్నాయి.

ఓరుగల్లు రాణీ'రుద్రమ'లు..

- సమ్మక్క, సారలమ్మలిచ్చిన స్థైర్యంతో ముందడుగు
- ప్రజాప్రతినిధులు, అధికారులుగా పాలనలో అతివల మార్కు
- పొదుపు సంఘాల్లోనూ, పరిశుభ్రతలోనూ మేటిగా గుర్తింపు

హనుమకొండ సిటీ, మార్చి 7 : పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లు గడ్డపై ఆ రాణీరుద్రమ వారసత్వానికి ప్రతీకలుగా ప్రజాపాలనలో సేవకులుగా.. వనదేవతలు సమ్మక్కసారలమ్మ ఇచ్చిన స్థైర్యమే ఆయుధంగా ముందడుగు వేస్తున్నారు ఉమ్మడిజిల్లా అతివలు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజాగళమై.. ప్రజలకు బలమై.. ఇటు పాలనలో.. అటు రాజకీయాల్లో తమకు తామే సాటిగా నిరూపించుకుంటూ ఓరుగల్లు'రాణీ'రుద్రమ'లుగా గుర్తింపు పొందుతున్నారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తున్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, పొదుపుసంఘాలతో పాటు పలు రంగాల్లో సత్తా చాటుతున్న మహిళల గురించి ప్రత్యేక కథనం.

సమ్మక్క, సారలమ్మల ప్రతిరూపాలుగా..

సమ్మక్క-సారలమ్మల ప్రతి రూపాలుగా ఉమ్మడిజిల్లాకు చెందిన పలువురు మహిళలు రాజకీయాల్లోనే కాకుండా వివిధ రంగాల్లో తమదైన పాత్ర పోషించారు. నాడు మాజీ ఎంపీ డాక్టరు కల్పనాదేవి పార్లమెంట్‌కు ప్రాతిని ధ్యం వహించి రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యాన్ని చా టారు. ఆ తరువాత అనేక మంది మహిళలు రాజకీయా ల్లో రాణిస్తూ వచ్చారు. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన కాంగ్రె స్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా నుంచి ధనసరి సీతక్క, కొండా సురేఖ మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీతక్క, కొండా సురేఖ ఇద్దరిదీ పోరాట చరిత్రే.







మేడారం జాతర సేవల్లో తొలి మహిళా ఆర్ఎం..

మేడారం జాతరకు రీజినల్ మేనేజర్‌గా ఓ మహిళా సేవలు అందించడం ప్రత్యేకంగా నిలిచింది. వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్లుగా మహిళా అధికారులు వరుసగా ఇద్దరు వచ్చారు. శ్రీదేవి తొలి మహిళా ఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన గుర్తింపు పొంది వెళ్లగా...ఆమె స్థానంలో రీజినల్ మేనేజర్‌గా శ్రీలత రావడం గమనార్హం. మేడారం జాతరకు ఆర్టీసీ సేవలు ప్రధాన లక్ష్యం. ఓ మహిళా ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తుందా లేదా? అన్న సంశయాలకు శ్రీలత ఆమె తన విధులతో చెక్ పెట్టారు

క్లీన్‌సిటీ ఇమేజ్‌లోనూ మహిళా కార్మికుల పాత్ర

వరంగల్ మహానగరానికి గతంలో దేశంలోనే క్లీన్‌సిటీ ఇమేజ్ దక్కింది. దేశ వ్యాప్తంగా జరిగిన క్లీన్‌సిటీ పోటీల్లో వరంగల్ నగరం నెంబర్ వన్‌గా నిలిచింది. ఈ ఘనత సాధనలో వరంగల్ మహానగర పాలక సంస్థ మహిళా పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచనీయం. నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచడంలో మహిళా కార్మికులు అంకితభావంతో పని చేస్తున్నారు. పోరాటమే కాదు.. పొదుపు పాఠాలు నేర్పడంలోనూ తమకు సాటి లేరు అని నిరూపించారు ఓరుగల్లు మహిళామణులు. ధర్మసాగర్, వేలరు మండలాల నుంచి అనేక మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లు దేశంలోని ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, ఢిల్లీ ఇతరా రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి మహిళా స్వయం సహాయక సంఘాలకు పొదుపు పాఠాలు నేర్పుతున్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా సీఆర్‌పీ మహ్మద్ షాహిద్ కౌసర్ బేగంతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. మన్ కి బాత్‌లో ప్రస్తావించారు. సీఆర్‌పీల సేవలను ప్రశంసించారు. స్వయం సహాయక సంఘాల పొదుపు సేవల్లో వరంగల్ జిల్లా ప్రధాన మంత్రితో కీర్తించబడి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందంటే ఓరుగల్లు మహిళామణుల ఘనకీర్తే.

నాలుగు జడ్పీలు, కార్పొరేషన్ పీఠాలపై వారే..


వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య | హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ | ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి | ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి | భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

ఉమ్మడి వరంగల్‌లోని ఆరు జిల్లాల్లో నాలుగు జిల్లా పరిషత్ పీఠాలను మహిళలే అధిరోహించారు. ఇది రాజకీయ రణరంగంలో ఓరుగల్లు మహిళా చాణక్యతకు నిదర్శనంగా నిలిచింది. మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్‌గా అంగోతు బిందు, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్‌గా గండ్ర జ్యోతి, ములుగు జడ్పీ చైర్ పర్సన్‌గా బడే నాగజ్యోతి పాలనలో రాణిస్తున్నారు. ఎలాంటి అనుభవం లేకున్నా.. రాజకీయ వారసత్వం లేకపోయినా ఓరుగల్లు పోరాటపటిమను పుణికిపుచ్చుకుని.. పాలనలో దూసుకుపోతున్నారు. ఇక వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ ఇద్దరూ మహిళలే. జీడబ్ల్యూఎంసీ చరిత్రలోనే మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఇరువురు మహిళలు ప్రాతినిధ్యం వహించడం ఇదే ప్రథమం.

మూడు జిల్లాలకు పాలనాధికారులు..

వరంగల్, హనుమకొండ, ములుగు జిల్లాలకు మహిళా కలెక్టర్లే పాలనాధికారులుగా ఉన్నారు. హనుమకొండ కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్, వరంగల్ కలెక్టర్‌గా ప్రావీణ్య, ము లుగు కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి సేవలు అందిస్తున్నారు. ఐటీడీఏ పీవోగా చిత్ర మిశ్రా ఉన్నా రు. ఇక వరంగల్, హనుమకొండ అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)గా అశ్విని తనాజీ వాఖడే, రాధిక గుప్తా వీరంతా జిల్లా పాలనలో తమదైన పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. గడిచిన కొన్నేళ్లలో వరంగల్ మహానగర పాలక సంస్థకు మహిళా కమిషనర్లే సేవలు అందించారు. నీతూ ప్రసాద్, స్మిత సబర్వాల్, శృతి ఓఝా, పమేలా సత్పథి, ప్రావీ ణ్య వీరంతా కూడా జీడబ్ల్యూఎంసీ పాలనలో తమదైన మార్కు వేసి కలెక్టర్లుగా పదోన్నతిపై వెళ్లిన వారే. వరంగల్ కలెక్టర్లుగా పని చేసి వెళ్లిన వారిలో శాలినిమిశ్రా, వాకాటి కరుణ, దమయంతి, ఆమ్రపాలి దేశస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు.

24 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ

వరంగల్ క్రైం, మార్చి 7: ఎన్నికల బదిలీల్లో భాగంగా భారీగా ఇన్‌స్పెక్టర్లు స్థాన చలనం చెందారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 24 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ గురువారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

పేరు	ప్రస్తుతం	బదిలీ స్థానం
పి.సత్యనారాయణరెడ్డి	కమిషనరేట్	సుబేదారి
ఎస్.వాసుదేవరెడ్డి	సుబేదారి	మల్టీజోన్-1
బి.సంజీవ్	కమలాపూర్	కేయూసీ
వి.చేరాలు	కేయూసీ	కమిషనరేట్
ఇ.హరికృష్ణ	కమిషనరేట్	కమలాపూర్
ఎం.శివకుమార్	వీఆర్	ఇంతేజార్‌గంజ్
ఎల్.పవన్‌కుమార్	ఇంతేజార్‌గంజ్	గీసుగొండ
జి.బాబులాల్	గీసుగొండ	వీఆర్
పులి రమేశ్	టాస్క్‌ఫోర్స్	ఏనుమాముల
పి.కిషన్	ఏనుమాముల	ఎస్‌బీ
వి.క్రాంతికుమార్	ఎస్‌బీ	ఆత్మకూరు
ఆర్.సంతోష్	ఆత్మకూరు	పీసీఆర్ వరంగల్
కె.సూర్యప్రసాద్	వీఆర్	మహిళా ఠాణా-1
కె.శ్రీధర్‌రావు	మహిళా ఠాణా-1	సీసీఆర్‌బీ
ఎన్.వెంకట్రాం	మల్టీజోన్	మహిళా ఠాణా-2
ఎ.సువర్ణ	మహిళా ఠాణా-2	వీఆర్
ఎంఏ.షకుర్	సీసీఆర్‌బీ	హనుమకొండ (ట్రాఫిక్)
జి.సీతారెడ్డి	హనుమకొండ ట్రాఫిక్	ఎస్‌బీ
పి.నాగబాబు	ఎస్‌బీ	కాజీపేట ట్రాఫిక్
కె.సుజాత	కాజీపేట ట్రాఫిక్	వీఆర్
సార్ల రాజు	మల్టీజోన్-1	టాస్క్‌ఫోర్స్
ఎస్.రవికుమార్	వీఆర్	టాస్క్‌ఫోర్స్
కె.దామోదర్	వీఆర్	మల్టీజోన్-1
జి.వేణు	టాస్క్‌ఫోర్స్	మల్టీజోన్-1

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలి

ఎస్‌బీఐ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

కాళోజీ జంక్షన్, మార్చి 7: ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును మరింత సమయం కోరడాన్ని నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో బ్యాంకు ఎదుట గురువారం ధర్నా, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బీజేపీ ఆర్థిక అవకతవకలను నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని వాడుకుంటోందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు జాప్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఎలక్టోరల్ బాండ్స్ డేటా కోసం గడువు పొడిగించాలని కోరడం పలు అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. బీజేపీకి విరాళాలు అందజేసిన దాతల పేర్లు బయట పెట్టకుండా మోసం చేయడంలో ఎస్‌బీఐ బీజేపీతో కుమ్మక్కైందని అన్నారు. ఎస్‌బీఐ డిజిటల్ ఇండియా, కంప్యూటరైజ్డ్ అకౌంట్ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి సుప్రీంకోర్టు వాటిని నిషేధించిందని, విరాళాలు అందజేసిన దాతల పేర్లను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని అన్నారు. ధర్నా కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, ఎర్రబెల్లి వరద రాజేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తరతరాలుగా మాదిగలకు అన్యాయం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ


సభలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

కాళోజీ జంక్షన్, మార్చి 7 : తరతరాలుగా మాదిగలకు అన్యాయం జరుగుతుందని అందుకు కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. గురువారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షత వహించారు. షెడ్యూల్డ్ కులాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఫలితాలను మాదిగలకు దక్కకుండా మాలలు ఎగురేసుకుపోతున్నారని ఆయన అన్నారు. మాదిగలందరూ బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గత నవంబరు 11న విశ్వరూప సభకు ఒక కులానికి సంబంధించిన సమావేశానికి ప్రధాని హాజరు కావడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. మాదిగల 30 ఏళ్ల పోరాటానికి మూడు నెలల్లో ముగింపు తేవడానికి సహకరిస్తూ అండగా నిలబడుతూ అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు. ఏ పల్లెలో చూసినా మాదిగలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోనే ఉన్నారని బీజేపీకి ఉనికి లేదన్నది వాస్తవమని పార్టీలకు అతీతంగా మాదిగలంతా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని మంద కృష్ణ మాదిగ అభ్యర్థించారు. సదస్సులో పాల్గొన్న వారంతా వారి ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు మాదిగలకు జరిగిన అన్యాయాన్ని వివరించాలన్నారు. సదస్సులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నేతలు మంద కుమార్ మాదిగ, జన్ను దినేష్ మాదిగ పాల్గొన్నారు.


15 నుంచి ఒంటిపూట బడులు

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 7 : ఎండల తీవ్రత దృష్ట్యా మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా సంవత్సరం చివరి రోజు వరకు ఏప్రిల్ 23 వరకు అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఒంటి పూట బడులను నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించిన తర్వాతనే విద్యార్థులను ఇళ్లకు పంపించాలని పేర్కొన్నారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని, 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన తర్వాత కేంద్రాలున్న పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మోసాలకు కేరాఫ్ కాంగ్రెస్

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ క్రైం, మార్చి 7 : కాంగ్రెస్ మోసాలకు పెట్టింది పేరని, అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ల పేరిట మరోమోసం చేసేందుకు సిద్ధమైందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. గురువారం హనుమకొండలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక నిర్ణయం అధిష్ఠానానిదేనని, స్థానిక నేతల అభిప్రాయాలు తీసుకుని విజయావకాశాలున్న వారికి టికెట్ ఇస్తారని ఆయన స్పష్టం చేశారు. 'వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మీ కూతురు బరిలో ఉంటుందా?' అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందించిన కడియం విజయం సాధించే వారికి అవకాశాలు లభిస్తాయంటూ ఆయన సమాధానాన్ని దాటవేశారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వందరోజుల్లో ప్రజల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. ఎన్నికల కోసం ఆదరాబాదరాగా లాంచింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు ఆయన విమర్శించారు. 15వ తేదీలోపు లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్‌తో ప్రారంభ ప్రక్రియ ఆగుతుందని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికే ఇచ్చిన నాలుగు హామీలు నిబంధనల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభమైందని, ఎన్నికల కోడ్‌తో నియామక పత్రాలు ఇవ్వలేకపోయినట్లు కడియం వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలు ఇస్తూ కాంగ్రెస్ వారు ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన కలెక్టర్

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 7: కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డికి జిల్లా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్కను అందజేశారు. హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం నిట్ గెస్ట్ హౌజ్‌కు చేరుకున్న మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆయనకు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అక్కడే పోలీసులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు.


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

అనురాగానికి మరో రూపం మహిళ

- సీజేఐటీ డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయపాల్‌రెడ్డి

జనగామ కల్చరల్, మార్చి 7: ప్రేమ, ఆప్యాయత, అనురాగానికి మరో రూపం మహిళ అని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల (సీజేఐటీ) డైరెక్టర్ డి.విజయపాల్ రెడ్డి అన్నారు. సీజేఐటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్ ఆఫ్ ఉమెన్, మహిళా సాధికారత అనే అంశంపై కళాశాల మహిళా ప్రొఫెసర్లు సరిత, శ్రీజ, స్వప్న విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఆత్మవిశ్వాసంతో పురుషులతో దీటుగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు సంతోష కుమారి, విద్యార్థులు మౌనిక, సుష్మ, స్వప్న పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 97.63% విద్యార్థుల హాజరు

జనగామ కల్చరల్, మార్చి 7: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షలో విద్యార్థులకు సెట్-సి ప్రశ్నాపత్రం అందించారు. 3599 మంది విద్యార్థులకు గాను 85 మంది గైర్హాజరు కాగా 3503 మందితో 97.63 శాతం విద్యార్థులు హాజరైనట్లు జనగామ డీఐఈఓ భైరి శ్రీనివాస్ తెలిపారు. డీఐఈవో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్‌డబ్ల్యూఆర్ జేసీ, మోడల్ జూనియర్ కాలేజీని సందర్శించగా డెక్ సభ్యులు దేవరుప్పుల, కొడకండ్ల, ఫ్లయింగ్ స్క్వాడ్ నర్మెట్ట, జనగామ లోని ప్రెస్టన్ జూనియర్ కళాశాల, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలను సందర్శించినట్లు అధికారులు తెలిపారు.

సాగునీరందించాలని ఎమ్మెల్యే కడియంకు వినతి


చిలుపూర్, మార్చి 7 : మండలంలోని ఫతేపూర్ పరిధిలోని గిరిజన తండాల్లో నెలకొన్న సాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, చిలుపూర్ ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. ఈ మేరకు గురువారం తాజా మాజీ సర్పంచ్ భానోత్ రూప్లానాయక్, భిక్షపతి నాయక్‌తో పాటు, గ్రామ పరిధిలోని బట్టుతండ, బోడబండ తండ, కూచిగుట్ట తండ, యాపలబోడు తండాకు చెందిన రైతులతో కలిసి హన్మకొండలోని కడియం నివాసంలో ఆయనను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ, ఇటీవల ఎండలు మండిపోతుండడంతో భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు వట్టిపోయాయయని, చేతికందిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ పరిష్కారంలో భాగంగా దేవాదుల పైప్‌లైన్‌కు ఆనుకుని ఉన్న గేట్ వాల్వ్ ద్వారా గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కడియంను కోరగా, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని శ్రీధర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి నాయక్, బట్టు రెడ్డి, శ్రీను, వెంకన్న, బద్య, హనుమంతు, జుమ్లా, లక్పతి, సుమన్, బట్టు శ్రీను పాల్గొన్నారు.

సీతక్క కాన్వాయ్ అడ్డగింతకు యత్నం



బీఎస్‌పీ నాయకులను చెదరగొడుతున్న పోలీసులు

జనగామ టౌన్, మార్చి 7: జనగామ పట్టణంలో మంత్రి సీతక్క కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు బీఎస్‌పీ నాయకులు ప్రయత్నించారు. జనగామ మండలంలోని శామీర్‌పేట శివారులో వృద్ధాశ్రమాన్ని ప్రారంభించేందుకు ఉదయం 10 గంటలకు మంత్రి సీతక్క జనగామ ఆర్టీసీ చౌరస్తా మీదుగా వస్తున్నారు. అయితే మంత్రి కొండా సురేఖ వస్తున్నారని అనుకున్న బీఎస్‌పీ నాయకులు ఆ కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ఒక్కసారిగా చౌరస్తా వద్దకు వచ్చారు. ఇటీవల కొండా సురేఖ బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌పై పలు విమర్శలు చేశారు. ఇందుకు నిరసనగా ఆ పార్టీ నాయకులు మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించగా సీఐ రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై నిరసనకారులను చెదరగొట్టారు. దీంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా మంత్రి కాన్వాయ్ ముందుకు సాగింది. ఈ ఘటనలో బీఎస్‌పీ నాయకులు మడిపడిగ చంద్రశేఖర్, రాపాక శ్రీశైలం, ఇరుగు మహేందర్, బాస్కుల రాజు, చిలుముల అర్జున్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.



కావలెను
★ HNK Nit దగ్గర ఉన్న విక్టోరియ బార్ & రెస్టారెంట్‌లో పని చేయడానికి వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. సెల్ : 9703267680
AJW-159758

TO-LET
★ జులైవాడ RK హాస్పిటల్ 1st Floor లో 2450 Sft. గలది ఆఫీస్‌లకు మరియు మొదలగు వాటికి కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9959726765
AJW-177977

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000 - 11,000/-. సంప్ర॥ 8309693457
AJW-177976

RENT / LEASE
★ HNK జూపార్క్ ఎదురుగా 11,000 Sft. గల కమర్షియల్ బిల్డింగ్ G+4 సెల్లార్ పార్కింగ్ with Lift హోటల్స్, రెస్టారెంట్స్, బ్యాంకులకు MNC కంపెనీలకు లీజుకు ఇవ్వబడును. సెల్ : 9440349159, 9494281199
AJW-159706

WANTED
★ 24 సం॥రాల విద్యా చరిత్ర గల భారతీయ ప్లేస్కూల్ నర్సరీ - 2 వరకే, ఇందిరమ్మ విగ్రహం జంక్షన్, అడ్మిషన్లు ప్రారంభమైనవి. విభిన్న విశిష్టలతో బలమైన పునాది లక్ష్యం. సంప్ర॥ 8801066232
AJW-5839

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-177936

WANTED
★ మార్కెటింగ్ మేనేజర్స్ Male/Female కావలెను. Salary : 30,000/- Quali : 10th to Degree, Interview : 10-03-2024 on Sunday at 10 am to 2 pm, Old Warangal All Mandals. Cont : 8712205139
AJW-177960

మినరల్ వాటర్ మిషన్స్ (R.O.)
★ హాస్టల్‌లకు, పరిశ్రమలకు, గ్రామాలకు, కూల్ మిషన్స్, వాటర్ ప్లాంట్ మిషన్స్ (R.O) లభించును. కెమికల్స్, ఫిల్టర్, etc., సంప్ర॥ K.K.ఆక్వా, సెల్ : 7306888555, 8121026555
AJW-1177979

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు


చీటకోడూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో అంకురార్పణ పూజ


పాలకుర్తి సోమేశ్వరాలయంలో ప్రారంభ పూజలు చేస్తున్న అర్చకులు


కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకులు

శివ పూజకు వేళాయె

బచ్చన్నపేట, మార్చి 7: కోరిన వరాలిచ్చే కొడవటూరు సిద్దేశ్వరా.. హర హర మహాదేవా శంభో శంకరా.. అంటూ ప్రముఖ శైవక్షేత్రమైన కొడవటూరు సిద్దులగుట్టపై భక్తులు చేస్తున్న శరణు ఘోషతో స్వయంభూః సిద్దేశ్వర ఆలయ పరిసరాలు మారుమోగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన గురువారం మహా రుద్రహోమం నిర్వహించారు. ప్రధానార్చకులు ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అభిషేకం నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం రోజున జరిగే శివపార్వతుల కల్యాణం కోసం భారీ సెట్టింగ్ వేస్తున్నారు. శివపార్వతుల కల్యాణానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరవుతున్నారు.

సోమేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు షురూ ..

పాలకుర్తి: శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆలయ పండితులు, పూజారుల మంత్రోచ్చారణల మధ్య మహాశివరాత్రి సందర్భంగా అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హోమం, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనగామ కల్చరల్: జనగామ మండలం చీటకోడూరు శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రధానార్చకులు కాసోజు రాజేశ్వరాచార్యుల నేతృత్వంలో గణపతిపూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. గురువారం మొదటి రోజు స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎలబోయిన కొమురయ్య యాదవ్, సభ్యులు కొత్త కరుణాకర్‌రెడ్డి, చిన్నిపెల్లి శ్రీనివాస్, వనమాల చంద్రశేఖర్, మాశెట్టి వెంకటేశ్వర్లు, మారబోయిన రాజు, రావుల రాజయ్య గౌడ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్: శివరాత్రి ఉత్సవాలకు మండలంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం శివరాత్రి పురస్కరించుకుని వేడుకలను నిర్వహించేందుకు జఫర్‌గడ్‌తో పాటు మండలంలోని తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ), కూనూరు, ఉప్పుగల్లు తదితర గ్రామాల్లోని ప్రధాన శివాలయాలను ఉత్సవ కమిటీలు రంగులతో తీర్చిదిద్ది అందంగా ముస్తాబు చేశారు. శుక్రవారం శివ పార్వతుల కల్యాణం జరిపించేందుకు శివాలయాల్లో ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్‌ఘన్‌పూర్ శ్రీ రామలింగేశ్వరాలయంలో స్వామి వారి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం చింతకుంట్ల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వినయ్‌కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బెలిదె వెంకన్న, టీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, గన్ను శ్రీనివాస్, గట్టు రమేశ్, నిర్వాహకులు, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, కె.సతీష్, మహంకాళి రవీందర్, పీసీ శ్రీనివాస్, తెల్లాకుల రామకృష్ణ, పూజారులు నాగరాజు శర్మ, రామలింగయ్య, టి.శ్రీనివాస్, ప్రవీణ్, నాగరాజు శర్మ పాల్గొన్నారు.


ఘన్‌పూర్ శివాలయంలో శివ పార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

శివునిపల్లి వేంకటేశ్వరాలయంలో శుక్రవారం కాశీ విశ్వేశ్వర, అన్నపూర్ణ సమేత శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

నర్మెట: మండలంలోనే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మచ్చుపహాడ్ నాయిని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి బ్రహ్మోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి మాజీ సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, మార్చి 7 : శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె హాజరై మాట్లాడారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. నూతనంగా నియామకం అయిన కమిటీ సభ్యులను అభినందించారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా తిరుమలనందభాషిని కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్‌రెడ్డి, బోనగిరి సాగర్, మాదాసు హరీశ్, పన్నీరు వెంకన్న, కోడూరు మురళీధర్‌రెడ్డి, ఐత రాజు, గోపారపు నాగేశ్వరరావు, తంగెళ్లపల్లి సోమ సత్తయ్యాచారి, పల్ల నర్సింహారెడ్డి, తన్నీరు వేణు, ధారావత్ బుజ్జి, ఇనుముల నాగరాజు, దేవగిరి లక్ష్మన్న శర్మ (దేవస్థానం అర్చకుడు) ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి: కొమ్మూరి

బచ్చన్నపేట, మార్చి 7:కొడవటూరు సిద్ధేశ్వరాలయ ఉత్సవాలను అధికారులు, ఉత్సవ కమిటీ సమష్టిగా విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం ఉత్సవ కమిటీ చైర్మన్ గాలి కృష్ణతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా దేవాదాయశాఖ అధికారులు మొత్తం 13 మంది సభ్యులతో కమిటీని ప్రకటించగా, ఇందులో ఇద్దరు గైర్హాజరయ్యారు. వారిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది వ్యతిరేకత కనబర్చటంతో వారిని పక్కకు పెట్టినట్టు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ఉత్సవాలు ముగిసే వరకు కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటూ, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిద్ధేశ్వరాలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కాగా చైర్మన్‌తో పాటు, కమిటీ సభ్యులకు కండువాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, నూకల బాల్‌రెడ్డి, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి డైరెక్టర్‌లు హరినాథ్, ఆలేటి సిద్దిరాములు, ఆరేళ్ల భాస్కర్, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, ఈర్ల శివరాములు, వల్లాల సత్యం, జంగిటి కళ్యాణి, సినికె రాజు, నూకల భూపాల్‌రెడ్డి, బైరగోని కనకయ్య పాల్గొన్నారు.

అణువణువూ పరిశీలన

(5వ పేజీ తరువాయి)

నివేదికలు, పియర్స్ కోసం డ్రిల్లింగ్ చేసిన బోర్‌హోల్ లాగ్ వివరాలు, ఎస్‌పీటీ, ప్లేట్ లోడ్ పరీక్షల ఫలితాల గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. బ్యారేజీలో అప్‌స్ట్రీమ్ వైపు సుమారు నాలుగున్నర గంటలు తనిఖీలు నిర్వహించిన అనంతరం ఎల్‌అండ్‌టీ క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మధ్యాహ్నం 3.05 గంటలకు బ్యారేజీ డౌన్‌స్ట్రీమ్ వైపు వెళ్లారు. అక్కడ కుంగిన, పగుళ్లు, పియర్స్, రాఫ్ట్, ఆప్రాన్, సీసీ బ్లాక్స్‌ను పరిశీలించారు. బ్యారేజీలో ఏడో బ్లాక్‌లో పియర్స్ కుంగిపోవడం, భారీగా పగుళ్లు ఏర్పడటంతో ఈ మేరకు నష్టం వాటిల్లిందో అధ్యయనం చేయడానికి పియర్స్ పక్కన, అడుగున మట్టి, కాంక్రీట్‌ను తవ్వి నమూనాలు సేకరించారు. ల్యాబ్‌లో పరీక్షలు చేయనున్నట్లు సమాచారం. నిపుణుల కమిటీ వెంట ఇరిగేషన్ ఈఈ తిరుపతిరావు, డీఈఈ సురేష్, ఎస్సై ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ తనిఖీలు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అనంతరం నిపుణుల బృందం రామగుండం బయల్దేరింది. శుక్రవారం సుందిళ్ల బ్యారేజీని పరిశీలించనున్నట్లు సమాచారం.

ఎల్‌అండ్‌టీ కనుసన్నల్లోనే...

ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం పర్యటన అత్యంత పగడ్బందీగా సాగింది. నిర్మాణ సంస్థ లార్సన్ అండ్ టుబ్రో సిబ్బందిని మినహాయిస్తే బయట వారిని ఎవరినీ అనుమతించలేదు. ముఖ్యంగా మీడియాను రాకుండా పోలీసులు బ్యారేజ్‌కు రెండు వైపులా నాకాబందీ చేశారు. వంతెనపైనుంచి రాకపోకలను పూర్తిగా అడ్డుకున్నారు. నిపుణుల బృందం పర్యటనకు సంబంధించి ఎలాంటి నిర్బంధాలు లేకపోయినా తనిఖీలు, పరీక్షల సందర్భంగా సమాచారాన్ని బయటకు పొక్కనీయకుండా ఎల్‌అండ్‌టీ సంస్థ పోలీసుల సహాయంతో గోప్యత పాటించిందనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

ఘనంగా మహిళా దినోత్సవాలు

కొడకండ్ల మార్చి 7 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, ఎంపీపీ ధరావత్ జ్యోతి, తహసీల్దార్ అంజయ్య, డా.హరికృష్ణ, డా.ప్రీతి, ఏపీవో నరిగె కుమారస్వామి, ఏపీఎం సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ మహిళలో అన్నిరంగాల్లో ఆర్థికశక్తిగా ఎదగాలని అభిలషించారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ మహిళా హక్కులపై, అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీ జ్యోతి, ఇతర మహిళలను శాలువాతో సత్కరించారు.

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. మహిళ పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను, హింసాత్మక సంఘటనలు, వరకట్న వేధింపులు లాంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై అంగన్‌వాడీ టీచర్లు నాటకాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గన్ను నర్సింహులు, సీడీపీవో ఫ్లోరెన్స్, ఏపీవో ప్రేమయ్య, సూపర్ వైజర్‌లు సంధ్యారాణి, దివ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్: జఫర్‌గడ్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



కొడకండ్లలో అంతర్జాతీయ మహిళాదినోత్సవంలో పాల్గొన్న అతిథులు

ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో సుమన్, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు అనిత, సుజాత, ఎంపీటీసీలు యార నీలమ్మ, మాదరపు రజిత, అంగన్‌వాడీ టీచర్లు మచ్చ శారద, సరస్వతి, రాజకళ, మంజుల, రాణి, కళావతి, మహిళలు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బచ్చన్నపేట: బచ్చన్నపేట స్త్రీశక్తి భవనంలో రచన మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడారు. అనంతరం మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏపీఎం నాగేశ్వర్‌రావు, సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య, సీసీలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో యువ రైతు మృతి

జనగామ టౌన్, మార్చి 7: జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో గురువారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఓ యువరైతు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగావ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కారే రవి(29) గురువారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేస్తుండగా షాక్ కొట్టి అక్కడికక్కడే చనిపోయాడు. సమీప రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తండ్రి కారే చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై తిరుపతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డూప్లికేట్ పట్టాతో మోసం

జనగామ టౌన్, మార్చి 7: డూప్లికేట్ పట్టాను తయారుచేసి ఓ మహిళకు ఫేక్ రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిన ఐదుగురు వ్యక్తులపై జనగామ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ పట్టణం సంజయ్‌నగర్‌కు చెందిన మారబోయిన నాగమ్మ ఒక ప్లాట్ కొని ఇల్లు కట్టుకుందామని నిర్ణయించుకుంది. ఈ విషయం తెలుసుకున్న అరికెల సారయ్య, మానుపాటి ప్రసాద్, బాబ్జి, నాయిమాల రాజమణి, శంకరయ్య బాణాపురం ఫేస్ 2లో రూ.లక్షా 35వేలకు ప్లాటు ఉందని నమ్మించారు. ఇందుకు సంబంధించిన డబ్బులు కూడా ఇటీవల తీసుకున్నారు. సదరు ప్లాటును రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నాగమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. తీరా ఆ ప్లాటును ఆమె చదును చేయిస్తుండగా మరో వ్యక్తి తన ప్లాటు అంటూ వచ్చాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా ఐదుగురు వ్యక్తులు ప్రభుత్వం ఇచ్చిన పట్టాను డిప్లికేట్ తయారుచేసి దానిపై మరో ప్లాట్ నంబర్ వేసి ఒకే ప్లాటును ఇద్దరికి విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐదుగురిపై ఎస్సై సృజన్ కేసు నమోదు చేసి రిమాండుకు పంపించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

తరిగొప్పుల, మార్చి 7: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ. 2000 జరిమాన విధించింది. ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం శివారు జగ్గయ్యపేటకు చెందిన గొలుసుల రాజయ్య(52) మద్యం సేవించి బైక్ నడుపుతుండగా గత నెల 18వ తేదీన పోలీసులకు పట్టుకొని కేసు నమోదు చేశారు. గురువారం రాజయ్యను సెకంట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటనర్సయ్య ముందు హాజరుపరుచగా రెండు వేల జరిమానాతోపాటు రెండు రోజులు జైలు శిక్ష విధించారు.

హైనా దాడిలో దూడ మృతి

నర్మెట, మార్చి 7 మండలంలోని వెల్దండ గ్రామ శివారులో హైనా దాడిలో దూడ మృతి చెందింది. రైతు నర్మెట లింగయ్య బుధవారం రాత్రి తన వ్యవసాయ బావి వద్ద పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. గురువారం ఉదయం వెళ్లేసరికి దూడ చనిపోయి ఉంది. దాన్ని హైనా దాడి చేసి చంపేసిందని అనుమానిస్తున్నారు.

పీడీఎస్ బియ్యం లారీ పట్టివేత

జనగామ టౌన్, మార్చి 7: పీడీఎస్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీని వరంగల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్ అధికారులు పట్టుకున్నారు. గురువారం మధ్యాహ్నం వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు 450 బస్తాల(211.95 క్వింటాళ్లు) రేషన్ బియ్యం లోడుతో వెళ్తుండగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జనగామ మండలం యశ్వంతపూర్ వద్ద పట్టుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డీసీఎస్‌వో రోజారాణి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డికి అప్పగించారు. నిందితులపై 6ఏ కేసు నమోదు చేశారు. లారీని సీజ్ చేసి జనగామ ఎస్‌హెచ్‌వో రఘుపతిరెడ్డికి అప్పగించారు. లారీ డ్రైవర్ భూక్యా బాల్యా, బియ్యం లోడు చేసిన తోడేటి బుగులయ్య, లారీ ఓనర్ అయిత శ్రీకాంత్‌పై జనగామ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

కన్నీటి కష్టాలు!


రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న బోరుబావి వద్ద ట్రాక్టర్‌లో నీళ్లను నింపుకుంటున్న రైతు లవకుమార్

తలాపున రిజర్వాయర్.. తడవని పంటపొలాలు ● నోటికాడి బుక్కకు పొంచి ఉన్న గండం

పొలాన్ని తడిపేందుకు ట్రాక్టర్‌తో నీళ్ల రవాణా ● పుట్టెడు దుఃఖంతో బెంగటిల్లుతున్న రైతులు

లింగాలఘణపురం, మార్చి7: అన్నదాతకు సాగునీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయి.. నిన్నమొన్నటిదాకా పచ్చదనంతో కళకళలాడిన పంటపొలాలు ఇప్పుడు నీళ్ల కరువుతో తడారిపోయి ఎడారిని తలపిస్తున్నాయి. ఎటు చూసినా ఎండిపోతున్న బోరుబావులు.. ఇంకిపోతున్న చెరువులు దర్శనమిస్తున్నాయి. లింగాలఘణపురం మండలం కుందారంలో తలాపునే రిజర్వాయర్ ఉండటంతో కోటి ఆశలతో యాసంగి పంటలను సాగు చేశారు. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్ డెడ్‌స్టోరేజీకి చేరుకుంటోంది. దీంతో రిజర్వాయర్ పరిధి బోరుబావులు పూర్తిగా నీళ్లవ్వని దుస్థితికి చేరుకున్నాయి. కాల్వల్లో నీళ్లు లేక చెరువులు, కుంటలు సైతం బీళ్లుబారిపోయాయి. ఫలితంగా ఇక్కడి రైతులు సాగు చేసుకున్న వరి, మొక్కజొన్న, మిర్చి పంటలు పూర్తిగా ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు.

ట్రాక్టర్‌తో నీళ్లను రవాణా చేస్తున్న రైతులు..

లింగాలఘణపురం మండలం కిష్టగూడెం గ్రామపంచాయతీ శివారు దేవరకుంట తండాకు చెందిన భూక్యా లవకుమార్ తనకున్న రెండెకరాల్లో వరి పంటను సాగు చేశాడు. అయితే అప్పటికే లవకుమార్‌కు రెండు బోర్లు ఉండగా వాటితో రెండు నెలలుగా నీటిని పారిస్తున్నాడు. అనూహ్యంగా గత 20 రోజులుగా ఉన్నట్టుండి రెండు బోరుబావులు ఎండిపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న మరో రైతుకు చెందిన బోరుబావి ద్వారా నీళ్లను తన ట్రాక్టర్‌లో తెచ్చుకునేందుకు బతిమిలాడుకున్నాడు. వెంటనే ట్రాక్టర్ ట్రాలీకి టార్పాలిన్ షీట్లను బిగించి వాటర్ ట్యాంకర్‌గా మార్చుకుని ప్రతీ రోజు పదిట్రిప్పులు నీళ్లను తెచ్చి పంటపొలాన్ని తడుపుకుంటున్నాడు. ఇది లవకుమార్ రైతు ఒక్కడు మాత్రమే ఎదుర్కొంటున్న సమస్య కాదని కుందారం పరిసర రైతులందరూ ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండిపోతున్న పంటపొలాలు..

ఆరుగాలం శ్రమించి సాగు చేసిన యాసంగి పంటలు గత పదిరోజులుగా ముదురుతున్న ఎండల కారణంగా ఎండిపోతున్నాయి. గతంలో వేసిన బోరుబావుల్లో నీళ్లు లేక, పంటకాల్వలకు రిజర్వాయర్ ద్వారా నీళ్లు రాకపోవడంతో ప్రధానంగా వరి, మొక్కజొన్న, మిర్చి పంటలు ఎండిపోతున్నాయి. కుందారం గ్రామానికి చెందిన ఓరుగంటి మత్స్యగిరి తనకున్న 1.20 ఎకరాలకు తోడుగా మరో 2.20 ఎకరాలను కౌలుకు తీసుకుని మొత్తం నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న, వరి పంటలను సాగు చేసుకున్నాడు. అయితే ఇన్నాళ్లు నిండుగా నీళ్లు ఇచ్చే బోరుమోటారు గత పదిరోజులుగా 80శాతం నీళ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో కంకి దశలో ఉన్న మొక్కజొన్న ఒకవైపు, చిరుపొట్టదశలో ఉన్న వరిపంట మరొక వైపు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో పడిపోయాడు.

ఆకలి కావడం లేదు.. నిద్ర పట్టడం లేదు..



మత్స్యగిరి- కుందారం

నేను సాగు చేసిన నాలుగు ఎకరాల్లో మూడు ఎకరాలు మొక్కజొన్నతో పాటు మరో ఎకరం వరిపొలం ఎండిపోతోంది. ఒక రోజు ఒక పంటకు మరో రోజు మరో పంటకు నీళ్లను తడిపినా ఎటూ సరిపోకపోవడం లేదు. ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. పదిరోజులుగా ఆందోళనతో కడుపుకు ఆకలి కావడం లేదు.. కంటికి నిద్ర రావడం లేదు. అధికారులు గోదావరి జలాలను విడుదల చేస్తే గండం నుంచి బయటపడుతాం.


దేవరకుంట తండాలో ఎండిపోతున్న వరిపొలం


ఎండిపోతున్న మొక్కజొన్న పంట